భయపెడుతున్న స్పీడ్ బ్రేకర్లు

- అదుపుతప్పుతున్న ద్విచక్ర వాహనదారులు
- ఎత్తు తగ్గించాలని స్థానికుల డిమాండ్



స్పీడ్ బ్రేకర్ ఎత్తుగా ఉండటంతో వాహనాలపై స్థానికుల అవస్థలు

మద్దిలపాలెం: ప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లే ప్రమాదాలకు కారణం అవు తున్నా యి. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల్లో నిర్మించిన ఈ వేగ నిరోధకాలు నిబం ధనలను మించి ఎత్తుగా ఉం డటం వల్ల సమస్య లు వస్తున్నాయి. వీటిని దాటే క్రమం లో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతు న్నా రు. స్పీడ్ బ్రేకర్లు ఎత్తుగా ఉండటంతో కారు దిగువ భాగానికి తగిలి పాడవుతున్నాయి. రాత్రి వేళలలో ఇవి కని పించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

శివాజీపార్కు రహదారిలోనూ అంతే..

జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెం రోడ్డులో శివాజీపార్కుకు ఎదురుగా, అలాగే అక్కడి షిర్డీ సాయి మందిరం సమీపంలో స్పీడ్ బ్రేకర్లు ఎత్తుగా ఏర్పా టు చేశారు. దీంతో జాతీయ రహదారి నుంచి ఇటు రామలక్ష్మి అపార్ట్‌మెంట్ వైపు ప్రయాణించే వాహన చోదకులకు ఇవి ప్రాణసంకటంగా మారాయి. నిజానికి స్కూల్ జోన్ ప్రాంతాలలో,లేదా రెండు లేన్లు లేదా నాలుగు లేన్లు రోడ్డు ఉండే జం క్షన్ పాయింట్ల వద్ద, దేవాలయాల వద్ద రద్దీ ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తారు. అది కూడా నిర్ణీత ఎత్తులో ఏర్పాటు చేయాలి. అయితే అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా స్పీడ్ బ్రేకర్ల ఎత్తు ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి స్పీడ్‌బ్రేకర్లను నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



శివాజీపార్కు రోడ్డులో ..

అదుపు తప్పి ప్రమాదాలు

కాలనీలో పలు చోట్ల ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లతో చాలా ఇబ్బందిగా ఉంది.రాత్రి సమయం లో ఈ మార్గాన ద్విచక్ర వాహనాలపై వస్తున్నప్పుడు గుర్తించ లేక అదుపు తప్పి పడిపోతున్నాం. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. -ఎం.ఎస్.మూర్తి, శివాజీపాలెం

వాహనాలు పాడవుతున్నాయి

శివాజీపాలెం రోడ్డులో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ఎత్తుగా ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలూ మరమ్మతులకు గురవుతున్నాయి. అధికారులు స్పందించి వీటి ఎత్తు తగ్గించాలి.
– కె.మురళీకృష్ణ, లక్ష్మీనగర్



శివాజీపాలెం రోడ్డులో షిర్డీ సాయి మందిరం సమీపంలో స్పీడ్‌బ్రేకర్

పుల్వామా అమరవీరులకు నివాళి



అమర వీరులకు నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

విశాఖ విద్య: పుల్వామా ఉగ్రదాడిలో అమరులకు ఆంధ్రా యూనివర్సిటీలో స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీలోని ఏయూ కమిటీ అధ్యక్షుడు హర్షిత్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పిం చిన వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. వారి దేశభక్తి, సేవా వారసత్వాన్ని కొనసాగించేందుకు విద్యార్థులంతా నడుం బిగిం చాలన్నారు.ఈ సందర్భంగా రెండు నిమిషాల మౌనం పాటించి, కొవ్వొత్తులు వెలిగించారు. కార్య క్రమంలో సతీష్, సునీల్, ఖాసిం, తరుణ్, సుజిశ్రీ కుసుమాంజలి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాంబో సర్కస్

బీచ్‌రోడ్డు : అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూ స్తున్న రాంబో సర్కస్ విశాఖలో ప్రదర్శనకు సిద్ధమ వుతోందని నిర్వాహకుడు సుజీత్ దిలీప్ తెలిపారు. సర్కస్ వివరాలను శుక్రవారం ఆయన విలేకరులకు తెలిపారు. సిరిపురంలోని గురజాడ కళాక్షేత్రంలో ఈ నెల 15, 16 తేదీల్లో ఈ సర్కస్ ప్రదర్శితమవుతుం దని పేర్కొన్నారు. 1 గంట 40 నిమిషాలపాటు సృజ నాత్మక, ఉత్కంఠభరితమైన వినోదాన్ని అందిస్తుంద న్నారు. కార్యక్రమంలో రింగ్ హెడ్ బాలెన్స్, బబుల్ షో, స్కేటింగ్, హ్యూమన్ స్లింకీ, బౌన్స్ బాల్, సైక్లిం గ్ డ్యూ, రోల బోల, క్విక్ చేంజ్, స్కై వాక్ తదితర విభిన్న ప్రదర్శనలు ఉంటాయన్నారు.. రోజుకు నాలుగు షోలు ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 1:30 గంటలకు, సాయంత్రం 4 గంట లకు, రాత్రి 7 గంటలకు ఉంటాయని వివరించారు.

క్లుప్తంగా

ఉత్సాహంగా బీచ్ క్లీనింగ్



తీర ప్రాంతాన్ని శుభ్రం చేస్తున్న ఫెనోమ్ సంస్థ సభ్యులు

ఏయూక్యాంపస్: సాగర తీరంలో ఫెనోమ్ సాఫ్ట్‌వేర్ సంస్థకు చెందిన సీఎస్‌ఆర్ విభాగం ఫెనోమ్ కేర్, బాయి రెడ్డి ఫౌండేషన్ సంయుక్తం గా వైజాగ్ వలంటీర్స్ భాగస్వామ్యంతో శుక్ర వారం బీచ్ క్లీనింగ్ చేపట్టారు. సుమారు వంద మంది వరకు ఫెనోమ్ సంస్థ సిబ్బంది పాల్గొని, సాగర తీరాన్ని శుభ్రం చేశారు. బీచ్‌లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త ఏరివేశారు. భవిష్యత్తులో ఇటువంటి సామాజిక ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఫెనోమ్ ప్రతినిధులు తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ వెంకటేశ్వరరావు

ఎంవీపీకాలనీ: విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అలవరచుకోవాలని మహిళా పోలీస్ స్టేషన్ (ఎండాడ) ఏఎస్‌ఐ భీశెట్టి వెంకటేశ్వర రావు అన్నారు. 'గుడ్ టచ్–బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు' అంశంపై 20వ వార్డు కేడీపీఎం స్కూల్‌లో 8,9 తరగతుల విద్యార్థులకు శుక్ర వారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి వేధింపు లకు గురైనా తక్షణమే 112కు సమాచారం అం దించాలన్నారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ అల వరచుకుంటే భవిష్యత్ ఉన్నతంగా ఉంటుంద న్నారు. చదువుకునే సమయంలో మాదకద్ర వ్యాలు, ర్యాగింగ్, ర్యాష్ డ్రైవింగ్ జోలికి పోవద్దని సూచించారు. అలాంటి చట్టవిరుద్ధ మైన కార్యకలాపాలకు పాల్పడితే అమలయ్యే చట్టాలు, శిక్షలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాన్సర్, సీపీఆర్‌పై అవగాహన అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

అల్లిపురం : క్యాన్సర్ అండ్ సీపీఆర్‌పై డాబాగార్డె న్స్‌లో గల మహాత్మాగాంధీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. నివారణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ నవ్య పాల్గొని క్యాన్సర్ రావడానికి గల కారణాలు, నివారణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రస్తుత రోజుల్లో చాలా మంది క్యాన్సర్ బారినపడి అవ గాహన లేక చనిపోతున్నారని వివరించారు. అదేవిధంగా క్యాన్సర్ రాకుండా వాక్సిన్ వేసు కోవాలని సూచించారు. నివారణ ట్రస్ట్ ఫౌండర్ సత్య సీపీఆర్ చేసే విధానం ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణా లను ఏ విధంగా కాపాడాలో తెలియజేశారు. అదేవిధంగా అమ్మాయిలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌పై వివరించారు. కార్యక్రమంలో అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్ కోన ప్రకాష్, ఎంజీఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఆర్‌వీవీ నాగ భూషణం, పీఈటీ మాస్టర్ ఎం.రవి, సీనియర్ అసిస్టెంట్ అడబాల శివకుమార్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

20న వాహనాల వేలం

డాబాగార్డెన్స్ : వన్‌టౌన్ క్రైమ్ పోలీసు స్టేషన్ స్వాధీనంలో ఉన్న 3 అబాండెడ్ మోటార్ సైకి ళ్ల(స్క్రాప్)ను ఈ నెల 20న బహిరంగ వేలం వేయనున్నట్టు వన్‌టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇం తవరకు ఆ వాహనాల యజమానులు, సంబం ధిత ఇన్సూరెన్స్ కంపెనీలు క్లెయిమ్ చేయని కారణంగా, మహారాణిపేట తహసీల్దార్ ఉత్త ర్వుల మేరకు 20న ఉదయం 11 గంటలకు కొమ్మాది జంక్షన్ సమీపంలోని వెహికల్స్ డం పింగ్ యార్డ్ వద్ద వేలం వేయనున్నట్టు చెప్పారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొ నాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440904310, 9491801354లో సంప్రదిం చాలని సూచించారు.

మెగా బైబిల్ ఎగ్జిబిషన్ ప్రారంభం



సరికొత్త బైబిల్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు, బైబిల్‌సొసైటీ ప్రతినిధులు

మద్దిలపాలెం: రేసపువానిపాలెంలోని క్యూఎంబీ చర్చి ఆవరణలో బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం ఆధ్వర్యంలో మెగా బైబిల్ ఎగ్జిబిషన్ కం సేల్ శుక్రవారం ప్రారంభమైంది. విజన్ నేటివ్స్ డైరెక్టర్ సీహెచ్ అర్జునరావు ఈ ఎగ్జిబిష న్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ సంఘం, ప్రతీ విశ్వాసి బైబిల్ చదివేలా ప్రోత్స హించాలన్నారు. బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ పాల్ స్టీఫెన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా, ఆక ర్షణీయంగా పలు బైబిల్స్ ముద్రిస్తున్నట్లు తెలి పారు. బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపీ ఆగ్జిలరీ సెక్రటరీ కె.జాన్ విక్రమ్ మాట్లాడుతూ తెలుగు, ఇంగ్లిష్, ఇతర భాషల బైబిల్స్, బుక్స్, అందుబా టులో ఉన్నాయని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ఆదివారం వరకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన బైబి ల్స్‌ను అతిథులు ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో కొనే బైబిల్స్‌పై డిస్కౌంట్లు ఉన్నాయని, బల్క్ ఆర్డ ర్స్‌పై మరింత డిస్కౌంట్స్ ఇస్తామని బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంఘాల పాస్టర్లు, నాయ కులు పాల్గొన్నారు.

వేగంకన్నా ప్రాణం మిన్న

రహదారి భద్రతపై అవగాహన



ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న సభ్యులు

ఏయూక్యాంపస్: వేగం కన్నా ప్రాణం మిన్న అని, అందరూ సురక్షిత ప్రయాణాలనే ఎంచుకోవాల సిఫా ట్రస్ట్ సీఈవో డాక్టర్ శశిప్రభా స్టేన్లీ అన్నారు. బీచ్‌రోడ్డులోని వైఎంసీఏ వద్ద సిఫా ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్ర మాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు తమకోసం ఇంటివద్ద కుటుంబం వేచి చూస్తోందనే విషయం గుర్తుంచు కోవాలని కోరారు. చిన్నపిల్లలకు వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని, ఇది ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు. ఎస్‌ఎస్‌ఎస్ వలంటీర్ కేదారేశ్వరి మాట్లాడుతూ రహదారి నియమా లను ప్రతీ వ్యక్తి ఆచరించాలన్నారు. పోలీసులకు సహకరిస్తూ సురక్షితంగా గమ్యం చేరుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ద్విచక్ర వాహనదా రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిం చారు. కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జీవో వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం, సిఫా సంస్థ ప్రతినిధులు నర్సింగ్, భాస్కర్, అప్పారావు, గ్రీన్ వలంటీర్ ఐ.కృష్ణ కుమారి తదితరులు రహదారి భద్రతా నియమాలను వాహనచోదకులకు వివ రించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు హెల్మెట్ ధరించిన ద్విచక్రవాహనదారులకు, కారులో సీటు బెల్టు పెట్టుకున్న వారికి మొక్కలు పంపిణీ చేశారు.

విమ్స్‌లో నిలిచిపోయిన లిఫ్ట్ పనులు



మధ్యలో పనులు నిలిచిపోయిన లిఫ్ట్



తలుపులు లేకుండా ప్రమాదకరంగా ఉన్న లిఫ్ట్ ద్వారం

ఆరిలోవ: విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో లిఫ్ట్ పనులు మధ్యలో నిలి చిపోయాయి. సాధార ణంగా రెండు నెలల్లో పూర్తి కావాల్సిన లిఫ్ట్ పనులు నాలుగేళ్లు గడి చినా పూర్తికాలేదు.

ఇక్కడ పరి పాలనా విభాగంతో పాటు ఇటీవల ఏర్పాటు చేసిన రక్త నిధి యూనిట్, గ్యాస్ట్రో ఎం ట్రాలజీ విభాగం, క్యాన్సర్ తదితర యూనిట్ల బ్లాక్‌లో వైద్య సిబ్బంది, రోగుల సౌలభ్యం కోసం నాలుగేళ్ల క్రితం లిఫ్ట్ పనులు ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ పనులు ఇంతవరకు పూర్తి కాలేదు. ప్రారంభంలో నిధులు ఖర్చుచేసి చకచకా పనులు జరిపించారు. ఆ తర్వాత పక్కన పెట్టేశారు. మధ్యమధ్యలో నాలుగు రోజుల పాటు పనులు చేపట్టి వదిలేస్తున్నారు. దీంతో పనులు సగంలోనే నిలిచిపోయాయి. ఇక్కడ లిఫ్ట్ పనులు చేస్తున్న కాం ట్రాక్టర్ కూడా అందుబాటులో లేరని తెలిసింది. లిఫ్ట్ కోసం నాలుగు ఫ్లోర్లలో ద్వారాలు తలుపులు లేకుండా ఓపెన్‌గా ఉంచేశారు. ఎవరైనా అటుగా వెళ్తే లోయలాంటి ఆ లిఫ్ట్ గదిలో పడి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకముందే విమ్స్ అధికారులు స్పందిం చి, లిఫ్ట్ పనులు పూర్తి చేయించాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.

జనన ధ్రువీకరణ పత్రాలు వెంటనే అందజేయండి

మహారాణిపేట : బిడ్డ పుట్టిన వెంటనే సంబంధిత ధ్రువీకరణ పత్రాల్లో తప్పులు లేకుండా నేరుగా తల్లి దండ్రులకు అప్పగించేలా కేజీహెచ్ ఉన్నతాధికా రులు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి, గొండు సీతారాం, ఆదిలక్ష్మి, త్రివర్ణ ఆదేశాలు జారీ చేశారు. విశాఖ జిల్లా పర్యటనలో ఉన్న కమిషన్ సభ్యులు శుక్రవారం కేజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెం డెంట్ డి.రాధాక్రిష్ణ అధ్యక్షతన సమావేశమయ్యారు. పిల్లల జనన ధ్రువీకరణ పత్రాల్లో తప్పొప్పులు, సవ రణలపై చర్చించారు. సర్టిఫికెట్లు అందించేందుకు పిల్లల వార్డుకు అనుసంధానంగా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారా..? గత 2024లో జనవరి నుంచి డిసెంబర్ వరకు ఎంతమంది పిల్లలు జన్మించారని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తుల్లో సవర ణలు చేశారో ప్రశ్నించారు. పిల్లల వార్డు ప్రాంగణం లోనే డీఎస్‌వో, ఏఎస్‌వో ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు అందించాలని ఆదేశించారు. ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డి.రాధాకృష్ణ ,కేజీహెచ్ సీఎస్‌ఆర్ ఎంవో డాక్టర్ మెహర్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

ఆరిలోవ: ఇటీవల వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీకృష్ణాపురంలోని డాక్టర్ బి.ఆర్.అం బేడ్కర్ గురుకులానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ రత్నవల్లి తెలి పారు. ఇక్కడ ఇంటర్మీడియట్ ద్వితీయ సం వత్సరం చదువుతున్న పి.భువనచంద్ర, టి.రాజేష్ మంచి మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

దేవన్‌రెడ్డికి సత్కారం



దేవన్ రెడ్డిని సత్కరిస్తున్న శివరామకృష్ణ, మార్కండేయులు

ఎంవీపీకాలనీ: వైఎస్సార్‌సీపీ గాజువాక సమ న్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డిని పార్టీ నాయకులు శుక్రవారం సత్కరించారు. 21వ వార్డులో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన్ను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మార్కండేయులు, యువ జన విభాగం నాయకుడు కేకే రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి, సత్కరించారు. కార్య క్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు అప్పగింత



కోడలితో సంజయ్

సీతమ్మధార: జార్ఖండ్ రాష్ట్రం, పలము జిల్లాలోని బందువ గ్రామానికి చెందిన సంజయ్ (55)ను కుటుంబ సభ్యులకు అప్పగించారు. కొన్నేళ్ల క్రితం భార్యతోపాటు సోదరుడు కాలం చేయడంతో సంజయ్ మానసికంగా కుంగిపో యాడు. అదే సమయంలో కుటుంబ పోషణ కోసం కొడుకుతో కలిసి పనికోసం బయలుదే రాడు. అప్పటికే మానసిక స్థితి సరిగ్గా లేకపోవడం తో వైజాగ్‌లో తప్పిపోవడంతో ఏయూటీడీ షెల్ట ర్‌లో ఆశ్రయం కల్పించారు. శ్రద్ధా ఫౌండేషన్ సహ కారంతో వైద్యం అందించారు. ఇటీవల కోలుకోవ డంతో వివరాలు సేకరించి స్వస్థలానికి తీసుకెళ్లి కోడలు సుఖ్నీదేవికి అప్పగించామని సంస్థ కార్య దర్శి ప్రగడ వాసు తెలిపారు.

కనక మహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ



క్షీరాభిషేక సేవలో కనకమహాలక్ష్మి

డాబాగార్డెన్స్ : బురుజుపే టలో వెలసిన కనక మహాలక్ష్మి కి శుక్రవారం క్షీరాభిషేక సేవ విశేషంగా నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించను న్నట్టు ఆలయ కార్యనిర్వ హణాధికారి కె.శోభారాణి తెలి పారు. పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.500 చెల్లిస్తే ఇద్ద రిని అనుమతిస్తారు. పూజలో పాల్గొనదలచే భక్తులు 0891 2566514, 2711725లో సంప్రదించవచ్చు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శోభారాణి సహాయ కార్యనిర్వ హణాధికారి కె.తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులు



సంజీవయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఏయూ శశిభూషణరావు తదితరులు

విశాఖ విద్య: మాజీ ముఖ్యమంత్రి దామోదరం సం జీవయ్య జయంతిని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా పరిపాలన భవనం వద్ద ఉన్న డా.బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో సంజీవయ్య చిత్రపటానికి ఏయూ వీసీ ఆచార్య జి.శశి భూషణరావు పూలమాల వేసి అం జలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా దామో దరం సంజీవయ్య చేసిన సేవలు అమోఘమ న్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎస్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎస్.ధనుంజయ రావు, ప్రిన్సిపాల్స్, డీన్లు, డైరెక్టర్లు, వివిధ విభాగాల అధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై వర్క్‌షాప్ ప్రారంభం



వర్క్‌షాపులో పాల్గొన్న ఆచార్యులు, విద్యార్థులు

విశాఖ విద్య: ఆంధ్ర యూనివర్సిటీ మహిళా ఇంజి నీరింగ్ కళాశాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై రెండు రోజుల వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైం ది. కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.పద్మశ్రీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర పెరుగుతోం దన్నారు. దీనిపై విద్యార్థులు అవగాహన పెం చుకోవాలన్నారు. శనివారం కూడా వర్క్‌షాపు కొన సాగుతుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐటీ నిపుణుడు ఎం .ఎస్ రాజు, స్కిల్ డెవలప్‌మెంట్ నిపుణులు శ్రీనివా సులు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎస్. పల్లం సెట్టి. డాక్టర్ జి. శిరీష, వీర నాగరాజు, 200 మం దికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ క్వార్టర్లను సందర్శించిన సీపీ



త్రీ టౌన్ పోలీసు క్వార్టర్లు పరిశీలిస్తున్న సీపీ

మద్దిలపాలెం: మూడో పట్టణ పోలీసు స్టేషన్ క్వార్ట ర్లను నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ సందర్శించారు. ఆ క్వార్టర్లలో నివాసం ఉంటున్న సిబ్బంది కుటుంబ సభ్యులతో మాట్లాడి, స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

గతంలో 3వ పట్టణ పోలీసు స్టేషన్ వద్ద గల పోలీసు క్వార్టర్స్‌ను సందర్శించిన సీపీ పోలీసు కుటుంబ సభ్యులు కోరిన మరమ్మతులను సకాలం లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ పనులు పూర్తవడంతో వాటి నాణ్యతను పరిశీలిం చారు. ఈ సందర్భంగా తమ సమస్యలను సత్వర సమయంలో పరిష్కరించిన నగర పోలీసు కమిషన ర్‌కు పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు ధన్యవా దాలు తెలియజేశారు. క్వార్టర్స్‌లో ఇంకేమైనా సమ స్యలున్నాయా అని సీపీ ఆరా తీశారు. వారు తెలి పిన సమస్యలు సత్వరం పరిష్కరించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. ఏ సమస్య ఉన్నా తాము ఇచ్చిన 79950 95799 నంబరుకు తెలియప రచాలని పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులకు సూచించారు.

ఏఆర్ సిబ్బందికి యోగా తరగతులు ప్రారంభం



మొబిలైజేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఏఆర్ సిబ్బంది

అల్లిపురం : నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శం ఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదా నంలో మొబిలైజేషన్ కార్యక్రమంలో భాగంగా యోగా, పీటీ, ఆయుధ తరగతులు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని శాంతి భద్రతల డీసీపీ – 2, మేరీ ప్రశాంతి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బందికి మొబలేజే షన్‌లో భాగంగా 15 రోజులపాటు పీటీ, యోగా, డ్రిల్, ఆయుధ ప్రయోగంలో ప్రత్యేక శిక్షణ తరగ తులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.